## తనకల్లు పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవలు




**తనకల్లు ( నేటి దర్శిని )**
తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక తపాలా కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఆధార్ పోస్టల్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ దివాకర్ రెడ్డి, ఆధార్ ఆపరేటర్ నితీష్ కుమార్ రెడ్డి కోరారు. పోస్ట్ ఆఫీస్ నందు ఆధార్‌తో మొబైల్ నంబర్ లింక్ చేయడం, ఇతర ఆధార్ అప్‌డేట్‌లతో పాటు గ్రామీణ తపాలా జీవిత బీమా, చిన్న మొత్తాల పొదుపు పథకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఆధార్ వివరాలను సరిచేసుకోవాలని, అలాగే భవిష్యత్తు భద్రత కోసం పొదుపు పథకాలలో చేరాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రాఘవేంద్ర స్వామి సప్తరాత్సోవాలకు ఆహ్వానం





**( నేటి దర్శిని ) మంత్రాలయం న్యూస్**
ఆగస్టు 27 నుంచి నిర్వహించనున్న రాఘవేంద్ర స్వామి 355వ సప్తరాత్సోవాలకు పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేసి ఉత్సవాలకు ఆహ్వానించినట్లు శ్రీ మఠం అధికారి కస్బే శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 2 వరకు జరిగే సప్తరాత్రోత్సవాలకు హాజరు కావాలని కోరుతు పీఠాధిపతి సుబుదేంద్ర ద్రతీర్థుల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో ఎండోమెంట్ కమిషనర్ ఇన్చార్జి సెక్రెటరీ హనుమంతరావుకు ఆరాధన మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం ఎండోమెంట్ కమిషనర్ ఇన్చార్జి సెక్రెటరీ హానుమంత రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ అండ్ మేజర్ ఇండస్ట్రీ మినిస్టర్ శ్రీధర్ బాబుకు రాఘవేంద్ర స్వామి సప్తరాత్రోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. వారు ఉత్సవాలకు హాజరు కావడానికి వారు సముఖత వ్యక్తం చేసినట్లు కస్బే శ్రీనివాసరావు తెలిపారు.

## గుమ్మనూరు విద్య హల్దీ వేడుకలో గుమ్మనూరు నారాయణ



**ఆలూరు, ఆగస్టు 27( నేటి దర్శిని )**
మాజీ మంత్రి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె గుమ్మనూరు విద్య వివాహం ఈనెల 30 రోజున జరుగునున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా ఆలూరు లోని వారి నివాసంలో రెండో రోజు జరిగిన హల్దీ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు, ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు. ఆయనతో పాటు ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబీకులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ వివాహ వేడుకలను పురస్కరించుకొని ఈ హల్దీ వేడుకల్లో గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు సందడి చేస్తున్నారు.


## ఓటరు సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి..!

**గుంతకల్లు, ఆగస్టు 27 ( నేటి దర్శిని )**
ఓటర్ నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించి ఈనెల 29, 30 తేదీల్లో శని, ఆదివారంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో అర్హులైన ఓటు హక్కు కావాలనుకున్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకొని స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని గుంతకల్లు ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ జె కేశవరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కావున గుంతకల్ నియోజకవర్గ ఓటర్లందరూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినిగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

### శ్రీ మఠానికి శ్రీవారిపట్టు వస్త్రాలు, ఘనంగా

## స్వాగతం పలికిన శ్రీమఠం అధికారులు





**-బృందావనం చెంత విశేష పూజలు**

**మంత్రాలయం ( నేటి దర్శిని )**
రాఘవేంద్ర స్వామి 355వ. సప్తరాత్సోవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి పట్టు వస్త్రాలను కార్యనిర్వహణ అధికారి ముద్దాడ రవిచంద్ర మంత్రాలయానికి తీసుకువచ్చారు. శ్రీ మఠానికి చేరుకున్న వీరికి ఏఏవో. మాధవ శెట్టి, మేనేజర్ ఎస్ కే. శ్రీనివాసరావు ఇతర అధికారులకు ఘనంగా స్వాగతం పలికారు.
శ్రీమఠం మద్వకారిడార్ నుంచి మేళ, తాళాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా శ్రీమాఠానికి



శ్రీవారి పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు కార్యనిర్వహణ అధికారి ముద్దాడ రవిచంద్ర కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారి పట్టు వస్త్రాలపై పూలమాలలు వేసి తన శిరస్సుపై ఉంచుకొని శ్రీమఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనం చెంత శ్రీవారిపట్టు వస్త్రాల ఉంచి విశేష పూజలు నిర్వహించారు. ఊంజల మంటపంలో తీతిదే కార్యనిర్వహణ అధికారి కి శ్రీమఠం పీఠాధిపతి శేష వస్త్రం ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. పీఠాధిపతికి శ్రీవారి వస్త్రం తో పాటు తిరుపతి లడ్డును అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తితిదే ఆలయ అధికారులు, శ్రీమఠం ఏ ఏ ఓ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, ధార్మిక పర్యటన అధికారి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి అనంతపురాణిక్ , ఇతర శ్రీమఠం అధికారులు పాల్గొన్నారు.

## పొనుగోడులో ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**మునుగోడు ( నేటి దర్శిని**
నల్గొండ జిల్లా కనగల్ మండలం పొనుగోడు గ్రామంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఆద్య హెల్త్ కేర్ గ్రీన్ ల్యాండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



వారి సౌజన్యంతో, గ్రామ సర్పంచ్ పులకరం అండాలు వెంకటేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గ్రామ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను ఉచితంగా అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ జనరల్ మెడిసిన్ ఫిజీషియన్ డాక్టర్ వలిశెట్టి రాహుల్, డాక్టర్ శివకాంత్ రెడ్డి, వెంకటేష్, విక్రమ్, అనూషలతో పాటు ల్యాబ్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పులకరం అండాలు వెంకటేశం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆద్య హెల్త్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ల్యాబ్ సిబ్బంది రోగులకు అవసరమైన రక్త పరీక్షలు, ఇతర ప్రాథమిక పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలు మరియు ఉచిత మందులను పొందారు.

### గుంతకల్లులో చైతన్య బ్రాంచ్ -1 టీచర్


## అరుణ పై కత్తి తో దాడి



**గుంతకల్లు, ఆగస్టు 27 ( నేటి దర్శిని )**
గుంతకల్లు పట్టణంలోని రాజేంద్రనగర్ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అరుణ రెడ్డిపై గురువారం గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. దాడిలో తీవ్రంగా గాయపడిన అరుణ రెడ్డిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.
అరుణ రెడ్డి భర్త కృష్ణారెడ్డి రైల్వేలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. తన భార్యపై దాడి ఘటనకు సంబంధించి తనకు కూడా ఎలాంటి సమాచారం లేదని ఆయన తెలిపినట్లు తెలుస్తోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులు ఎవరు, దాడికి గల కారణాలు ఏమిటనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ రాఘవేంద్రుల 355వ సప్తరాత్రోత్సవాలు





**-ధ్వజారోహనతో ఉత్సవాలకు అంకురార్పణ చేసిన పీఠాధిపతులు**

**-రాఘవుడి టీటీడీ పట్టువస్త్రాలు సమర్పణ**







**( నేటి దర్శిని )మంత్రాలయం:** పరమ పావన క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 355వ సప్తరాత్రోత్సవాలు సందర్భంగా గురువారం సాయంత్రం ద్వజారోహనతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, సప్తరాత్రోత్సవాలను పురస్కరించుకొని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పంచామృతాభి షేకం, తులసి అర్చన, ఉత్సవ రాయల పాద పూజ, కనక మహాపూజ, నిర్మాల్య అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ, దిగ్విజయరామ , జయ రామ, వేద వ్యాస, శ్రీకృష్ణ, నరసింహ స్వామి దేవతా మూర్తులకు విశేష పంచామృతాభి షేకం నిర్వహించి దూప, దీప, నైవేద్యం సమర్పించి మంగళహారతి ఇచ్చారు . అనంతరం శ్రీ రాఘవేంద్రుడి నిజ మూల బృందావనానికి పట్టు వస్త్రాలు, స్వర్ణ కవచాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక హారతి ఇచ్చారు. మృత్తిక బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి మఠం ప్రాకారంలో ఊరేగించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, స్వామి వారి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ధ్వజారోహనతో ఉత్సవాలకు అంకురార్పణ గురువారం సాయంత్రం శ్రీమఠం ముఖద్వారంపై ధోజారోహణతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు పీఠాధిపతి. అనంతరం గోవు , ధ్యాన , అశ్వ,లక్ష్మి , పూజలు చేశారు.యోగీంద్ర కళామంటపంలో శ్రీ రాఘవేంద్ర స్వామి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. రాఘవేంద్రస్వామి మఠం పరిపాలన కార్యాలయంలో వివిధ శాఖల కార్యాలయానికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, కస్బే శ్రీనివాసరావు, ఇంజనీర్ సురేష్ కొణాపూర్, సహాయ మేనేజర్ పీఆర్వో ఐపి నరసింహమూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ద్వారపాలక అనంతస్వామి, విజయేంద్రాచార్, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్ కుర్డి జయతీర్థాచార్ తదితర మఠం పండితులు, అధికారులు పాల్గొన్నారు.

